www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 20 సెప్టెంబర్ 2023



నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు :వినాయక చవితి పండుగ సందర్భంగా నగర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా కార్పొరేషన్ ఆధ్వర్యంలో పటిష్టంగా ఏర్పాట్లు చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఇరుకళల పరమేశ్వరి ఆలయం సమీపంలోని నిమజ్జనం ఘాట్ వద్ద ఏర్పాటు పనులను కమిషనర్ మంగళవారం పర్యవేక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ నిమ జ్జనం కార్యక్రమం కోసం ఘాట్ వద్ద భారీ క్రేన్ లు, మర బోట్లు, బారికేడ్ల ఏర్పాటు, రాత్రి పూట లైటింగ్, సి.సి కెమెరాల నిఘా పర్యవేక్షణ, ట్రాఫిక్ కంట్రోల్ నిమిత్తం మైక్ అనౌన్స్మెంట్ తదితర వసతులు కల్పించామని తెలిపారు. ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లింగయ్య నాయుడు చూపు టిడిపి వైపు..

'ఇంటూరి' మంతనాలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పురపాలక సంఘం మాజీ మున్సిపల్ ఛైర్మన్ దివి లింగయ్య నాయుడుతో టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు వినాయక చవితి రోజు ఆయన స్వగృహంలో సమావేశమయ్యారు. రెండు గంటలపాటు మంతనాలు జరిపినట్లు సమాచారం. టిడిపిలోకి రావాలని దివి లింగయ్య నాయుడును ఇంటూరి ఆహ్వానించినట్లు తెలిసింది. గతంలో రెండు దఫాలు లింగయ్య నాయుడు ఇంటికి నాగేశ్వరరావు వెళ్లారు. తాజాగా మారిన రాజకీయ పరిణామాల దృష్ట్యా లింగయ్య నాయుడుతో సమావేశం జరిగింది. గతంలో దివి లింగయ్య నాయుడు 1987లో టిడిపిలోకి వచ్చారు. అప్పట్లో మున్సిపల్ ఛైర్మన్‌గా పోటీ చేసి గెలిచారు. టిడిపిలో క్రియాశీలకంగా పనిచేశారు. 1995లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా మున్సిపల్ ఎన్నికలో పోటీచేసి ఓడిపో యారు. అనంతరం 2004లో తెలుగుదేశం పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. మళ్లీ టిడిపిలోకి వచ్చారు. 2019 ఎన్నికల్లో మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డితో సమావేశం ఏర్పర చుకొని వైసిపిలో చేరారు. పోతల రామారావుకు వ్యతిరేకంగా పనిచేశారు. నాలుగున్నరేళ్లుగా మహీధర్ రెడ్డి వెంటే నడిచారు. ఇటీవల అసంతృప్తితో ఉన్న దివి లింగయ్య నాయుడు టిడిపి వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. అయితే లింగయ్య నాయుడు, ఇంటూరి మధ్య ఎటువంటి చర్చ జరిగిందో తెలియడం లేదు. 2019 ఎన్నికల సమయంలో టిడిపిని వీడి వైసిపిలో చేరిన మరికొందరిని కూడా తెలుగు దేశంలోకి తిరిగి తీసుకు రావడానికి ఇంటూరి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన ప్రయత్నాలు ఫలిస్తాయో లేదో చూడాలి.

దివి లింగయ్యనాయుడు

రూ. 80 లక్షలతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - కందుకూరు : కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సహకారంతో మండలంలో ఎంపిపి గ్రాంటు నిధులు రూ 80 లక్షలతో పలు అభివృద్ధి పనులు పూర్తికాగా, మరికొన్ని నిర్మాణంలో, ఇంకా మరికొన్ని పనులు ప్రతిపాదనల దశలలో ఉన్నట్లు కందుకూరు ఎంపిపి ప్రతినిధి ఇంటూరి సుశీల- మాధవరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలోని తన ఛాంబర్ లో ఆయన ఎంపీపీ గ్రాంట్ నిధులతో కందుకూరు మండలం లోని పలు గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను ప్రజాశక్తికి వివరించారు. మాధవరావు మాట్లాడుతూ కందుకూరు మండలంలోని పలుకూరు మెయిన్ రోడ్డులో గ్రామంలో రూ12 లక్షలతో డ్రెయినేజీ కాలువ నిర్మాణం పనులు పూర్తయినట్లు తెలిపారు. విక్కిరాలపేట గ్రామంలో రూ 6 లక్షలతో డ్రెయినేజీ నిర్మాణం, ఓగూరు బీసీ కాలనీలో రూ 4 లక్షలతో డ్రైనేజీతో పాటు గ్రావెల్ రోడ్డు నిర్మాణం పనులు పూర్తయినట్లు తెలిపారు. మహదేవపురం, కాకిబం గారక్కపాలెంలో బోరు నిర్మాణానికి రూ 2 లక్షలు, కొండి కందుకూరులో మంచినీటి సరఫరా పైపులైను నిర్మాణానికి 2 లక్షలు కేటాయించగా కోవూరు గ్రామంలో రూ 3 లక్షలతో గ్రావెల్ రోడ్డు నిర్మాణం పూర్తయినట్లు చెప్పారు. అనంతసాగరంలో బోరు నిర్మాణానికి రూ 1లక్ష, పాలూరు- దొండపాడు గ్రామాలలో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ3 లక్షలు, కొండముడుసుపాలెంలో రూ 9 లక్షల నిధులతో గ్రావెల్ రోడ్డుతో పాటు స్మశాన వాటికలో మెరక తోలకం పనులు చేపడుతున్నట్లు చెప్పారు. కోవూరు గ్రామంలో హెల్త్ వెల్ నెస్ సెంటర్ నిర్మాణానికి రూ 5 లక్షలు, జి మేకపాడు గ్రామంలో రూ 3 లక్షలతో పైపులైన్ పనులు నిర్మాణం పనులు జరుగుతు న్నాయన్నారు. మోపాడు గ్రామంలో హెల్త్ సెంటర్, గ్రావెల్ రోడ్డు నిర్మాణాలకు రూ 6 లక్షలు, పందలపాడు గ్రామంలో రూ 1లక్షతో పైపులైన్ పనులు నిర్మాణ దశలలో ఉన్నట్లు తెలిపారు. ఓగూరు గ్రామంలో రూ3 లక్షలతో గ్రావెల్ రోడ్డు పనులు చేపడుతున్నట్లు చెప్పారు. జనరల్ ఫండ్ నిధులు రూ 4 లక్షలు, ఓగూరు గ్రామంలో రూ 3 లక్షలతో గ్రావెల్ రోడ్ల నిర్మాణంతో పాటు మండలంలో అసంపూర్తిగా ఉన్న పలు అభివృద్ధి పనుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఇంటూరి మాధవరావు పేర్కొన్నారు.

ఎంపిపి ప్రతినిధి
ఇంటూరి మాధవరావు

రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

గ్రంథాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లూరు :గుడ్లూరు మండలంలో గ్రామపంచాయతీ దగ్గర నుంచి లైబ్రరీ సెస్సు వసూలు చేయడంలో నిర్లక్ష్యంగా ఉండరాదని గ్రంథ పాలకుడిని జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ కె ఆదిలక్ష్మి తెలిపారు. గుడ్లూరు మెయిన్ బజార్‌లో ఉన్న గ్రంథాల్య భవనాన్ని ఆమె మంగళవారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు. వార్షిక తనిఖీలో భాగంగా రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుడ్లూరు మండలంలో 10 లక్షల రూపాయలకు పైగా చెస్ వసూలు కావాల్సి ఉండగా ఒక పైసా కూడా వసూలు చేయకపోవడం గ్రంథపాలకుడు నిర్లక్ష్యంగా ఉన్నారని ఆమె తెలిపారు. గ్రంథపాలకుడు ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : వినాయక చవితి సందర్భంగా కందుకూరు నగర ఆర్యవైశ్య యువత ఆధ్వర్యంలో పసుపు కొమ్ములతో సుమారు 20 అడుగుల ఎత్తుగల వినాయకుడిని పసుపు కొమ్ములతో ఏర్పాటు చేశారు. పసుపు కొమ్ములతో ఏర్పాటు చేసిన వినాయక స్వామి వారి విగ్రహం అందరినీ ఆకర్షించింది. వినాయక చవితి సందర్భంగా సోమవారం మధ్యాహ్నం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉలవపాడు : మండలంలో గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. సోమవారం గల్లీ గల్లీలో గణనాధుని విగ్రహాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజ లంకరణ విద్యుత్ దీపాలతో అలంకరించి వివిధ వినాయకుడు విగ్రహాలతో పూజలు నిర్వహించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : కాకాణి

ప్రజాశక్తి -వెంకటాచలం

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలంలో రెండో విడత జగనన్న పింఛన్ పంపిణీ కార్యక్ర మంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పెద్ద ఎత్తున పింఛన్లను, వాలంటీర్ల ద్వారా లబ్ధి దారుల ఇంటి వద్దకు చేరుస్తున్నట్లు తెలిపారు. గురువారం వెంకటాచలం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్లో సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి నిర్వహించిన వైఎస్ఆర్ పెన్షన్ కానుక కార్యక్రమంలో పాల్గొని నూతనంగా వివిధ రకాల సామాజిక పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా పింఛన్లు అందజేశారు. డిఆర్‌డిఎ పీడీ సాంబశివారెడ్డి, ఇన్‌ఛార్జి, ఎంపిడిఒ రమేష్, తహశీల్దార్, కృష్ణ, ఎంపిపి మంద కవిత, ఉప ఎంపిపి కోదండ రామిరెడ్డి మాజీ మాజీ జెడ్పిటిసి మందల వెంకట శేషయ్య ఉన్నారు.

మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

క్రీడా పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-ఉలవపాడు : ఈనెల 6 తేదీ ప్రకాశం జిల్లా శింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ అథర్టిక్స్ మేట్ ఎంపికలు జరిగాయి. వివిధ రకాల పోటీల్లో రామా యపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన 19 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. కోటేశ్వరరావు తెలిపారు. అండర్ 14,16,18,20 క్యాటగిరిలో 23 బాల ,బాలికలు వివిధ విభాగాల్లో జరిగిన ఆటల పోటీల్లో పోటీ పడగా 19 మంది రామాయపట్నం పాఠశా లకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు గుంటూరు జిల్లా నాగార్జున యూని వర్సిటీలో రాష్ట్రస్థాయి జరుగు అటెంటిస్ మేట్ పోటీల్లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొం టారన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు పీడీ జీవన్ కుమార్ గ్రామస్తులు అభినందించారు.

నిడిగుంటపాలెంలో 'జగనన్న సురక్ష'

వెంకటాచల : మండలంలోని నిడిగుంటపాలెం గ్రామ పంచాయతీలో మంగళవారం జగనన్న సురక్ష సర్వే నిర్వహించారు. గ్రామ పంచాయతిలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమంలో గ్రామాల సర్వే నిర్వహించి ఆ కావాల్సిన మందులు, సలహాలు సూచనలు వైద్య శాఖ చేశారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు జీవిత బీమా కార్యాలయం ఎదుట ఎల్ఐసి ఏజెంట్లు గోడపత్రికలు,కరపత్రాలు ప్రదర్శించి మంగళవారం ఆవిష్కరించారు. వచ్చే నెల 9న హైదరాబాదు జోనల్ ఆఫీస్ ఎదుట ఆందోళన తలపెట్టిన సందర్భంగా కందుకూరు సీనియరు బ్రాంచ్ మేనేజర్‌ను కలిసి సిబ్బందికి, ఏజెంట్లకు కరపత్రాలు పంపిణీ చేసి సంఘీభావం పలికారు. వివిధ సమస్యలపై ధర్నాకు పిలుపు నిచ్చినట్లు నెల్లూరు డివిజన్ అధ్యక్ష డు బెజవాడ శివయ్య తెలిపారు. ఈ ఎ వరప్రసాద్, మధుసూదన, సుబ్బారావు, పిచ్చయ్య, బాలకోటేశ్వర రావు ,ప్రభాకర్,రాజేశ్వరాచారి ,చెన్నయ్య శ్రీధర్, మాల్యాద్రి ,శింగయ్య పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉలవపాడు : వినాయక చవితి సందర్భంగా ఉలవపాడు శ్రీ సాయి ఓరి యంటల్ పాఠశాల ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను అందజేశారు. కరెస్పాం డెంట్ శేషమ్మ మాట్లాడుతూ వివిధ రకాల రసాయనాలతో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన విగ్రహాల వల్ల కాలుష్యం పర్యావరణ ముప్పు వాటిల్లు తుందన్నారు. కొంతవరకైనా మట్టి విగ్రహాలు వల్ల ఉపయోగం ఉంటుందన్నారు.

ఐఎఫ్‌సి ఫౌండేషన్ సేవలు

ప్రజాశక్తి-కందుకూరు

ఆకలికి అందరూ బంధువులే" అనే నినాదంతో ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం పేదల కోసం కందుకూరు ఊరిబయట గుడిసెలలో నివాసం ఉండే 50 మంది పేదలైన వద్ధులను, వికలాంగులను గుర్తించి వారికి అన్నదానం చేవారు. ప్రతి ఒక్కరు తమ సామాజిక బాధ్యతగా పేదవారికి సహాయం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది అని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ తెలిపారు. ప్రెసిడెంట్ సాజిద్,ట్రజరర్ హఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ షంషుద్దీన్, అబూ బకర్ పాల్గొన్నారు.

ఆవుల రమణయ్య మృతి

ప్రజాశక్తి-నెల్లూరు :అనారోగ్యంతో పిపిసి కాంపౌండర్ ఆవుల రమణయ్య మంగళవారం మృతిచెందారు. ఆయన మృతి పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం. మోహన్‌రావు, జొన్నలగడ్డ వెంకమరాజు, మూలె వెంగయ్య, కె.అజయ్‌కుమార్, తుళ్లూరు గోపాల్, గోగుల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు విచారం వ్యక్తం చేశారు. మృతుని కుటుం బానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఆవుల రమణయ్య ప్రజా వైద్యశాలలో కాంపౌండర్‌గా పనిచేస్తుం డేవారు. ఆయన సేవలు మరువలేనివని కొని యాడారు. సిపిఎం సాను భూతి పరుడిగా ఉన్నారు. నేడు అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు.



ఆవుల రమణయ్య (ఫైల్)

కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన

చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ కొనసాగుతున్న దీక్షలు

పొదలకూరు :టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ పంచాయతీ పరిధిలోని చిట్టేపల్లిలో సోమవారం నిరసన జరిగింది. ఆ పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాలతో చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున నాయుడు, కోవూరు వెంకటేశ్వర్ల నాయుడు, కొమ్మి చిరంజీవి నాయుడు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కొవ్వుత్తులతో నిరసన ప్రదర్శ నిర్వహించారు. మల్లికార్జున్ నాయుడు, కొమ్మి చిరంజీవి నాయుడు మాట్లాడుతూ ఎలాంటి ఆధారాల్లేకుండా చంద్రబాబును అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. చంద్రబాబు విజన్‌తోనే అనేక మంది యువత మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. కార్యక్రమంలో కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, షేక్ జమీర్ భాష, బెల్లంకొండ మస్తాన్ నాయుడు, గొర్ల వెంకటేశ్వర్లు నాయుడు, కామినేని మల్లికార్జున నాయుడు, వడ్లమూడి వెంకయ్య నాయుడు, కొమ్మి సుబ్బారావు, మద్దిరెళ్ళ నరసింహులు యాదవ్, కర్రీయావుల శ్రీనివాసులు నాయుడు, దేవినేని సుబ్బానాయుడు, వేంపులూరు అరుణమ్మ, ఉన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు విడుదల కావాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు బొద్దులూరు మల్లికార్జున నాయుడు,కోవూరు వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో స్థానిక వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లిఖార్జున్ నాయుడు మాట్లాడారు. కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, అక్కిం సుధాకర్ రెడ్డి, కర్రి ఆవుల నారపు నాయుడు, సుబ్బానాయుడు, వెంకటేష్,రాజ శేఖర్ రెడ్డి, కలగట్ల సందీప్, జడపల్లి సూర్య, వెంకటరెడ్డి, ఆదాల సుగుణమ్మ, బోగోలు భాస్కర్ రెడ్డి, షేక్ ఖాదర్ బాషా, పిన్నెల ప్రభాకర్, దేవినేని శరత్ బాబు, సాదం గిరి, దాసరి రమేష్ నాయుడు ఉన్నారు

నెల్లూరు సిటీ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం సిగ్గుచేటని మాజీ మంత్రి, నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగూరు నారాయణ, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి త్వరగా బెయిల్ రావాలని ఆకాంక్షిస్తూ మాజీ మంత్రి, నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో నగరంలోని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి ఆలయంలో మంగళవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టిడిపి నేతలతో కలిసి వారు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్రమంగా కేసు పెట్టి చంద్రబాబు నాయుడుని జైల్లో పెట్టారన్నారు. ప్రజలు గమనిస్తున్నారని 2024 లో జరిగే ఎన్నికల్లో వైసీపీని ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

పొదలకూరులో...

నెల్లూరు : చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తూ మంగళవారం టిడిపి జిల్లా కార్యాలయం వద్ద కొనసాగిస్తున్న పార్టీ రిలేనిరసన దీక్షలో మాజీ మంత్రి నారాయణ పాల్గొని మాట్లాడారు. కూల్‌డ్రింక్స్ అందజేసి దీక్షను విరమింపచేశారు. త్వరలో చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని చెప్పారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తో పాటు నియోజవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా, నగర అధ్యక్షులు మామిడాల మధు, అనురాధ,విజేత,టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రందుకూరు : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 6వ రోజుకు చేరాయి. మంగళవారం జరిగిన దీక్షలో కందుకూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని వార్డులకు చెందిన పార్టీ అధ్యక్షులు, సీనియర్ నేతలు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షలకు, జనసేన కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పులి మల్లికార్జున్ దీక్షా శిబిరానికి వచ్చి నాగేశ్వరరావును కలిసి సంఘీభావం తెలిపారు. పార్టీ నిర్ణయం మేరకు రాబోయే ఎన్నికల్లో పరస్పరం సహకారం అందించుకుందామని సూచించారు. దీక్ష ముగింపు సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో రౌడీయిజం పతాక స్థాయికి చేరిందని, అరెస్టులు, కేసులు, బెదిరింపులతో రాష్ట్రాన్ని రౌడీ రాజ్యంగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమకుమారి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర అభివృద్ధి కంటే ప్రతిపక్షాలపై పగ తీర్చుకోవడం పైనే ఎక్కువ దష్టి పెడుతున్నారని విమర్శించారు. కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం,పిడికిటి రఘునాథరావు, పార్టీ సీనియర్ నాయకులు కంద్రా మాల్యాద్రి, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, అల్లం వెంకటేశ్వర్లు, దివి రవి శేఖర్, కంద్రా హరిబాబు, దివి మాధవరావు, పాతూరి మాలకొండయ్య, మాజీ కౌన్సిలర్ రమణమ్మ, మహర్షి శ్రీను, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉపాధ్యక్షులు వడ్డేళ్ల రవిచంద్ర, పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్ ఉన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా ప్రచారం

టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు డోండి రాకేష్ ఆదేశాల మేరకు కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందు కూరు నియోజకవర్గ వాణిజ్య విభాగం "బాబుతో నేను" కార్యక్రమం మంగవారం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకి నిరసనగా కందుకూరు నియోజకవర్గ వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో," బాబుతో నేను " అనే కార్యక్రమం కందుకూరు పట్టణము పా మూరు రోడ్డులో ప్రారంభించారు. రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహ కార్యదర్శి కూనం నరేంద్ర, కందుకూరు నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు మోదడుగు వెంకటేశ్వర్లు, కందుకూరు పట్టణ టిడిపి కోశాధికారి కొత్తూరు వెంకట సుధాకర్ రావు, కోట కిషోర్ పాల్గొన్నారు

నేడు ఇందుకూరుపేటలో 'జగనన్నకు చెబుదాం'..

ప్రజాశక్తి-నెల్లూరు : కోవూరు నియోజకవర్గం ఇందుకూరుపేట మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహిస్తారని జడ్పీ సిఇవో చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరయ్యే ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజలు తమ సమస్యలపై అర్జీలను జిల్లా కలెక్టర్ కు అందజేయాలని ఆయన కోరారు.

ఎపిఎంఎఫ్ జిల్లా కన్వీనర్ గా మల్లికార్జున్

ప్రజాశక్తి-నెల్లూరు

ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ నెల్లూరు జిల్లా అడహక్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఎపిఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి మంగళవారం ప్రకటన విడుదల చేశారు. జిల్లా కన్వీనర్ గా ఐ. మల్లి ఖార్జున్ , కో కన్వీనర్లు గా ప్రసాద్, మారిశెట్టి శ్రీ హరి, డేవిడ్, మౌంట్ బాటన్, మహ్మద్ రఫీ నియమితులయ్యారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

భానురాజు సేవలు మరువలేనివి..

ప్రజాశక్తి-వెంకటాచలం

సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి టిపి భానురాజు మరువలేనివని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తెలిపారు. మండలంలోని తిక్క వరపాడు గ్రామంలో టిపి భాను రాజ్ 9వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతూ భానురాజు సిపిఎంకు చేసిన సేవలు ఎనలేనివన్నారు. ఆయన పార్టీ కోసం అనేక ప్రజా ఉద్యమాలు చేశారన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు, మండల కన్వీనర్ కోడూరు వెంకటకష్ణయ్య, కార్యదర్శి సుధాకర్, విజయ్‌కుమార్, గండవరపు శేషయ్య పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ :ప్రస్తుతం జరుగుతున్న అత్యవసర పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి న్యాయం చేయాలని ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై స్పందించి పార్లమెంటు సమావేశాలలో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టా లన్నారు. ఎస్‌సి వర్గీకరణ కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడతామన్నారు. ఎంఎస్‌పి జిల్లా కో కన్వీనర్ రమేష్, ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ నేతలు శేషయ్య, తిరుపతి, పెంచలయ్య, మురళి, మస్తాన్, మణి పాల్గొన్నారు.

కారుణ్య నియామక పత్రం అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థలో విధులు నిర్వహిస్తూ మతి చెందిన వారి కుటుంబ సభ్యులకు జీవన భద్రత కల్పించే దిశగా కమిషనర్ వికాస్ మర్మత్, మంగళవారం కారుణ్య నియామకాల్లో భాగంగా నగర పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా విధులు నిర్వహిస్తూ మృతిచెందిన తాళ్ళూరి కుమారమ్మ కుమారుడు ఇలారి జాన్సన్ బాబు కు కార్పొరేషన్ హెల్త్ విభాగంలో క్లీనర్ గా బాధ్యతలు కల్పిస్తూ కమిషనర్ కారుణ్య నియామక ఉత్తర్వులను అందించారు. విధి నిర్వహణలో అనునిత్యం బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలని కమిషనర్ సూచించారు..

మొబైల్ హంట్ సేవలు భేష్..

నెల్లూరు :మొబైల్ హంట్ సేవలు మంచి ఫలితాలను అందిస్తుందని, జిల్లాలో ఇప్పటి వరకు నాలుగు విడతలల్లో సుమారుగా రూ.3.10 కోట్ల విలువ చేసే 1246 సెల్‌ఫోన్‌లను బాధితులకు అందజేయడం జరిగిందని ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో రూ.1.50 కోట్ల విలువ చేసే 602 సెల్ ఫోన్‌లను బాధితులకు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి వివరాలు వెల్లడించారు.

వాహనాలు పట్టివేత

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పల్లిపాడు చెరువు నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారన్న స్థానికుల సమాచారం మేరకు సోమవారం అర్ధరాత్రి తన సిబ్బందితో కలిసి దాడి చేసి వాహనాలను పట్టుకున్నామని ఇరిగేషన్ ఎఇ యాసిన్ తెలిపారు. మూడు రోజులుగా చెరువులో భారీ యంత్రాలతో మట్టిని తోలుతున్నట్లు వారు తెలియ జేశారు. ఈ మట్టిని చిన్నమాచనూరు ఇటుక బట్టీలకు తరలిస్తున్నట్లు కనుగొన్నారు. కేసు నమోదు చేసి మైనింగ్ అధికారులకు అప్పజెప్పగా, పోలీసులు మట్టితో ఉన్న మూడు వాహనాలను, జెసిబిని పోలీస్ స్టేషన్ తరలించారు. అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. చెరువులో ఎంత మట్టి తరలించారో కొలతలు ప్రకారం మట్టికి, వాహనాలకు చలానా కడితే వాహనాలను వదులుతామన్నారు.

రాజగోపాల్ రెడ్డికి కల్లూరి ఘన సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి : వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి యువ నాయకులు మేకపాటి అభినవ్‌రెడ్డిని శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. వినాయక చవితి సందర్భంగా బెంగళూరు మురుగేష్ పాల్యెస్‌లో సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు పాల్గొన్నారు. శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి కుటుంబ సమేతంగా వారిని ఘన సన్మానం చేశారు. అనంతరం నియోజకవర్గంలోని పార్టీ బలోపేతానికి సర్పంచ్ నాయకులతో చర్చించి అందరం కలిసి వైసిపిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కామాక్షితాయి సేవలో జడ్జి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మండలంలోని జొన్నవాడ శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షి సాయిని దర్శించుకున్న నెల్లూరు జిల్లా ఎనిమిదవ అదనపు డిస్ట్రిక్ట్ జడ్జి, జిల్లా పోక్స్ జడ్జి సిరిపరెడ్డి సుమ, మంగళవారవ దర్శించుకున్నారు. ఈ ఈసందర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి విరుపావరపుల గిరికష్ణ ఆలయ మర్యాదలతో అతిథులను స్వాగతించి లక్ష్మీ గణపతి స్వామి వారికి, మల్లికార్జున స్వామి వారికి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి, కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. తదుపరి అతిథులను శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదాలు అందజేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-కొడవలూరు : కొడవలూరు గ్రామంలో ఇటీవల మతి చెందిన ఎం.కొండయ్య కుటుంబానికి ఆల్ ఆంధ్ర డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వెల్ఫర్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా కమిటీ సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. పంచాయతీకి చెందిన డ్రైవర్ ఎం.కొండయ్య ప్రమాదవశాత్తు మృతిచెందారు.విషయం తెలుసుకున్న అసోసియేషన్ సభ్యులు కొండయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని అసోసియేషన్ తరపున 38 వేల రూపాయలు చెక్కును కొండయ్య భార్య బుజ్జమ్మకు అందజేశారు.ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు మాట్లాడారు ప్రతి ఒక్క డ్రైవరు క్లీనరు అసోసియేషన్‌లో మెంబర్షిప్ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కె.దుర్గారావు, షౌకత్, తదితరులు పాల్గొన్నారు.

దర్గాలో వైభవంగా 'సందల్ మాలి'

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ హబీబా దొరసానమ్మల గంధం మహోత్సవంలో భాగంగా నిర్వహించే సందల్ మాలి (స్త్రీలను సంవత్సరానికి ఓసారి దర్గా లోపలికి ప్రవేశింపజేసి దోరసానమ్మ సమాధికి గంధ లేపనం చేసే) కార్యక్రమం సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల నుండి మహిళా భక్తులు హాజరై భక్తి శ్రద్ధలతో అమ్మవారి సమాధికి గంధ లేపనం చేశారు. సంవత్సరానికి ఓసారి నిర్వహించే కార్యక్రమం అవడంతో పెద్ద ఎత్తున మహిళా భక్తులు హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ప్రత్యేక అధికారి ఇంతియాజ్ అహ్మద్ ఐఎఎస్ ఆదేశాల మేరకు దర్గా వక్ఫ్‌బోర్డ్ ఇఒ మొహమ్మద్ హుస్సేన్ క్యూలైన్లు ఏర్పాటు చేసి క్యూలో ఉన్న భక్తులకు చల్లటి తాగునీరు అందించి భక్తులందరూ గంధ లేపనం చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. రాత్రి 11 గంటలకు ప్రారంభమైన సందడి మాలి తెల్లవారుజామున 5గంటల వరకు సాగింది. ఈ సందర్భంగా భద్రతాపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంగం సిఐ రవినాయక్, ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : వేగంగా వస్తున్న కారు బైక్‌ను ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని తోటల చెరువుపల్లి సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. పెద్దిరెడ్డిపల్లిలో వివిధ పనులు నిమిత్తం వచ్చి తిరిగి తన స్వగ్రామమైన ఉదయగిరి మండలం చౌడేపల్లి గ్రామానికి వెళ్తున్న క్రమంలో గండిపాలెం నుండి ఓ కారు వేగంతో తోటల చెరువు పల్లి సమీపంలో బైకును ఢీకొనగా బైక్‌లో ప్రయాణిస్తున్న నాగేంద్రకు తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన స్థానికులు ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'మూర్ఛ' నివారణపై అవగాహన

– డాక్టర్ ఉమా మహేశ్వరరావు

ప్రజాశక్తి-నెల్లూరు

శారీరక బాధలు, మానసిక ఒత్తిడి నుండి సడెన్‌గా వచ్చేదే మూర్ఛ అంటారు. ఇది నాల్గవ అత్యంత సాధారణ నాడీ సంబంధిత రుగ్మత, ఇది ప్రపంచవ్యాప్తంగా 65 మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది. దాని సరైన చికిత్స కోసం, మూర్ఛ రకం సిండ్రోమ్ గురించి ఖచ్చితమైన సమాచారాన్ని తెలుసుకి దానికి చికిత్స అవసరం. ఇది ఎటువంటి ప్రతికూల ప్రభావాలను కలిగి ఉండదు.

ఈ సందర్భంగా నెల్లూరుకు చెందిన డాక్టర్ ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ.. జీవనశైలిని మెరుగుపరచుకోవడం ద్వారా వివిధ రకాల ఆరోగ్య పరిస్థితులను అదుపులో ఉంచుకోవచ్చని తెలిపారు. నిద్ర లేకపోవడం కొన్నిసార్లు మూర్ఛలకు దారి తీస్తుంది కాబట్టి, తగినంత నిద్ర పొందడం చాలా ముఖ్యమన్నారు. దాంతో పాటు, ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాల ద్వారా ఒత్తిడిని తగ్గించడం మరియు క్రమం తప్పకుండా ఎక్సర్‌సైజ్ చేయడం వల్ల మనస్సు సంతోషంగా ఉంటుందన్నారు. మూర్ఛలను నియంత్రించడంలో సహాయపడుతుందని తెలిపారు. ఇది కాకుండా, సమతుల్య ఆహారం తీసుకోవడం, హైడ్రేటెడ్‌గా ఉండటం మెదడు పనితీరును స్థిరంగా ఉంచుతుందన్నారు. సాధారణ దినచర్యలో తగిన మార్పులతో పాటు నిపుణుడైన వైద్యుడిని సమయానికి సంప్రదించడం, అతను సూచించిన మందులను తీసుకోవడం అవసరమన్నారు. అందువల్ల మూర్ఛ నిర్వహణ ప్రణాళికలో ఏవైనా మార్పులు చేసే ముందు ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించాలని తెలియజేశారు. మూర్ఛ ద్వారా ప్రభావితమైన చాలా మంది రోగులు మందులతో మూర్ఛలను నియంత్రించడంలో విజయవంతమవుతారు. అయితే కొన్నిసార్లు మందులు స్పందించకపోతే, శస్త్రచికిత్స చికిత్సను ప్రత్యామ్నాయంగా చేయవచ్చన్నారు. అయినప్పటికీ, మూర్ఛను నిర్వహించడంలో, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో జీవనశైలి మార్పులు చాలా ముఖ్యమైనవని తెలియజేశారు.

టిడ్కో ఇళ్లకు నీటి సరఫరా అందించాలి

ప్రజాశక్తి-కావలి రూరల్

మద్దూరుపాడు వద్ద నిర్మించి ఉన్న టిడ్కో ఇళ్లలో నివాసముంటున్న వారికి పూర్తిగా నీటి సరఫరా చేయాలని సిపిఎం నాయకులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కు అర్జీని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ టిడ్కో ఇళ్లల్లో సుమారు 50 కుటుంబాల ప్రజలు నివాసముంటున్నారని వీరికి మున్సిపల్ నీటి సరఫరా పూర్తిగా అవ్వడం లేదని తెలిపారు. ఒక సైడు మాత్రం కంటి తుడుపు చర్యగా కొద్దిపాటి నీటి సరఫరా జరుగుతుందని మరో సైడ్ మాత్రం పూర్తిగా నీటి సరఫరా జరగడం లేదన్నారు. దాని వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ట్యాంకర్ల ద్వారా తోలే నీళ్లకు అక్కడ ప్రజలు

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

డ్రమ్ములకు పట్టిన నీళ్లను బిందెలతో రెండు మూడు అంతస్తులు మిద్దెలపైకి తీసుకు పోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇక్కడ చేరిన దగ్గర నుండి ఇదే పరిస్థితి ఉందని, దానివల్ల నీటి సరఫరా లేకపోవడంతో నివాసముంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులతో సతమతమవుతున్నారని తెలిపారు. వీరి సమస్యలు మున్సిపల్ అధికారులకు పట్టడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని చెబుతూ ప్రచార ఆర్భాటాలు చేస్తుందన్నారు. ఆ ఆర్భాటాలలో పసలేదని అందుకు ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోవడమే నిదర్శనమని ఈ ప్రభుత్వ పాలన ప్రజలకు అంతగా వరగబెట్టిందేమీ లేదని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ వెంటనే జోక్యం కల్పించుకొని పూర్తిగా నీటి సరఫరాతో పాటు వీధిలైట్లను కూడా ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్ రావు, నాయకులు వి.బాబు రావు, బి.కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరులో వైద్య సేవలు

ప్రజాశక్తి-అల్లూరు

అల్లూరు గ్రామ పంచాయతీలోని ఆర్.డి.ఆర్. కాలనీలో "జగనన్న ఆరోగ్య సురక్ష" పథకంలో భాగంగా మంగళవారం వలంటీర్లు యాప్‌లో నమోదు చేసిన సమాచారంతో వైద్య బృందాలు ఇంటింటికీ వెళ్లి రక్త పరీక్షలు, బిపి, సుగర్, వంటి ఏడు రకాల వైద్య పరీక్షలు చేపట్టారు. కార్యక్రమాన్ని నగరపంచాయతీ కార్యదర్శి వరపరసాద్ తన సిబ్బందితో కలసి పర్యవేక్షించారు. కార్యదర్శి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రతి ఇంటిలో ఏ ఒక్కరూ అనారోగ్యంతో ఉండకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేపట్టి, వ్యాధులను నిర్ధారించాక సచివాలయ పరిధిలో ఓ ప్రత్యేక వైద్య శిబిరంలో స్పెషలిస్ట్ వైద్యుల ద్వారా వ్యాధులకు చికిత్సలను అందిస్తారని పేర్కొన్నారు. సంబంధిత

వైద్యం చేస్తున్న సిబ్బంది

మందులను సైతం ఉచితంగా అందిస్తారని వివరించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ మణికంఠ, వి.ఆర్.ఒ., రహంతుల్లా, ఎ.ఎన్.ఎం.లు ప్రమీల, రామమ్మ, ఆశ వర్కర్లు రాధ, మండల వై.సి.పి. సీనియర్ నాయకులు నీలం సాయి కుమార్, వలంటీర్ మమత, తదితరులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు హర్షణీయం

ప్రజాశక్తి-కావలి

మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో పెట్టేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదించడం హర్షణీయమని కావలి ఉమెన్స్ ఫోర్స్ కన్వీనర్ సి.శారద ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బిల్లును ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక సమావేశాల్లోనే ఆమోదించాలని ఆమె మంగళవారం తన ప్రకటనలో ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1995, 1996, 1998, 2008 వివిధ ప్రభుత్వాల హయాంలలో మహిళలకు 33శాతం చట్ట సభల్లో ప్రాతినిధ్యం కల్పించే 'మహిళా రిజర్వేషన్' బిల్లును విపక్షాల పలు కుంటి సాకులతో, సాక్షాత్తు పార్లమెంట్లో మూసియిదానను చించివేసిన దుర్ఘటనలున్నాయని తెలిపారు. ఇదిమహిళాభి వృద్ధిపై ఆయా నేతల కున్న 'లోపాయికారీ చిత్తశుద్ధి'ని నిదర్శనమన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో విస్తృతంగా పాల్గొన్న, స్వాతంత్ర్యానంతరం ప్రధాన మంత్రి నుండి రాష్ట్రపతి వరకు, వివిధ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించి, వివిధ రంగాలలో ప్రవేశించి తాజాగా చంద్రయాన్-3లో విజయ వంతమై తమ ప్రతిభను చాటుతున్న మహిళలకు 'చట్టసభలలో ప్రత్యక్ష ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించడం ద్వారా, పురుషులకు దీటుగా తమ "పాలనా నైపుణ్యాన్ని" అందించి ప్రజా సౌమ్యాన్ని, రాజ్యాంగ విలువను చాటిచెప్పే సదవకాశం ఉంటుందన్నారు. నిజానికి తమకు 33శాతం కన్నా 50శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఆధునిక మహిళలు డిమాండ్ అని తెలిపారు. ప్రస్తుతం చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పిం చే "మహిళా రిజర్వేషన్ చట్టం" ద్వారా పరిపాలనా పటిమగల మహిళలెందరికో అవకాశం కల్పించినట్లవుతుందన్నారు. నేటి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో అన్ని రాజకీయ పక్షాలు మహిళా రిజర్వేషన్ బిల్లులోని అంశాలను చర్చించి ఆదర్శవంతమైన నిబంధనలతో చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్‌తో కూడిన మహిళాబిల్లును చట్టంగా రూపొందించి, భారత పార్లమెంటరీ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని పొందాలని కోరారు.

కొనసాగుతున్న టిడిపి రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-కావలి

నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు 6 రోజుకు చేరాయి. దీక్షలో పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర, రాష్ట్ర పార్టీ కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, తెలుగు యువత, టిఎన్‌టియుసి, టిఎన్ఎస్ఎఫ్, జనసేన నాయకులు, నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులందరూ అధిక సంఖ్యలో కూర్చున్నారు. 'నేను సైతం – బాబు కోసం' అనే బోర్డును ఏర్పాటు చేసి అందులో సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ చంద్రబాబును ఎలాగైనా జైలుకు పంపించాలనే ధ్యేయంతో కక్ష గట్టి జైలుకు పంపడం జరిగిందన్నారు. వైసిపి నేతలు చేస్తున్న దారుణాలన్నీ ప్రజలు చర్చిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, బొట్లగుంట శ్రీహరి నాయుడు, గుత్తికొండ కిషోర్ బాబు, సురేంద్ర, శ్రీను, జనసేన నాయకులు మన్నెపల్లి రిషికేష్, ఆలా శ్రీనాథ్, జనసేన కావలి టౌన్ ప్రెసిడెంట్ పొబ్బసాయి విటల్, అధికార కోఆర్డినేటర్ సుదీర్,రూరల్ ప్రెసిడెంట్ వెంకయ్య, నాగార్జున, ఆది, అజయ్, సంజయ్, ప్రవీణ్, జనసేన కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

రూరల్ ఎంఎల్‌ఏ కార్యాలయంలో...

ప్రజాశక్తి-నెల్లూరు : మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మంగళవారం రూరల్ ఎంఎల్ఎ కార్యాలయంలో ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సూచనలతో నెల్లూరు రూరల్ తెలుగు మహిళా విభాగం కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, రూరల్ తెలుగు మహిళా అధ్యక్షురాలు కొండూరు వనజా రెడ్డి, పట్నం అరుణమ్మ, తనూజ, దేవి, కరిమ, కటకం అరుణ, కోటేశ్వరి, మొబీనా,దేవి శ్రీ, నారాయణమ్మ, విజయలక్ష్మి, కె.బుజ్జమ్మ, సునైనా రెడ్డి, ప్రమీల, సెల్వి, మద్రి సరోజ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని జడదేవి గ్రామంలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్, మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య ఆధ్వర్యంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై చంద్రబాబు నాయుడు తోడుగా తాము సైతం నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టుపై గ్రామస్తులు నుంచి రాష్ట్రాలు దాటి నిరసన జ్వాలలు ఎగిసి పడుతున్నాయన్నారు. ఇది సరైన విధానం కాదని రాష్ట్రవ్యాప్తంగా వైసిపి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని ఉదయగిరి నియోజకవర్గంలో మాజీ ఎంఎల్ఎ బొలినేని రామారావు సుమారు 25వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం ఖాయమన్నారు. అనంతరం జడదేవి పాత గ్రామం నుండి నేసనల్ హైవే వరకు స్వచ్ఛందంగా గ్రామస్తులు, వృద్ధ మహిళలు సైతం నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి పోక మహేష్, ఆకిరెడ్డి వెంకటరత్నం, బొమ్మ నాగేశ్వరరావు, గుర్రం గోపి, ఎస్‌సిఎల్ అధ్యక్షుడు లాభాన్, పాతకోట విజయ భాస్కర్ రెడ్డి, పలువురు టిడిపి మహిళా నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-సీతారామపురం

స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ అధ్యక్షురాలి ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఎంపిడిఒ మంచికంటి రంగ సుబ్బరాయుడు మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి జెడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. సమావేశంలో తాగునీటి సరఫరా, విద్యా శాఖ, వ్యవసాయ శాఖ, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్, గృహనిర్మాణశాఖ, పలు ఇతర సమస్యలపై సమీక్షను నిర్వహిస్తామన్నారు.

24లోపు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలో డాక్టర్ వైఎస్ఆర్ రైతు భరోసా రాని, అర్హులైన రైతులందరూ ఆయా రైతు భరోసా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి 24వ తేదీ లోపల నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం కిసాన్‌కు సంబంధించి ఆధార్ నెంబర్ పొలమునకు లింక్ చేసుకోవాలని, పిఎం కిసాన్, ఈ కెవైసి, బ్యాంక్ అకౌంట్‌కు ఎన్‌పిసిఐ లింక్ చేయించుకోవాలని కోరారు. 2023 ఖరీఫ్ సీజన్లో పంట వేసిన ప్రతి రైతు ప్రభుత్వం వారి ఈ క్రాఫ్ట్‌లో కచ్చితంగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ పంటలో నమోదు చేసుకోవడం వల్ల ప్రభుత్వం తరపున అందే అన్ని వ్యవసాయ శాఖ పథకాలకు అర్హులవుతారని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు కచ్చితంగా ఈ పంట నమోదులో పేరు ఉండాలన్నారు. సున్నా వడ్డీ పంట రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీకి ఈ క్రాఫ్ట్‌లో నమోదై ఈ కెవైసి చేయించుకున్నవారు అర్హులన్నారు.

పనులు పరిశీలిస్తున్న అధికారులు

బండ లాగుడు పోటీలు

ప్రజాశక్తి-మర్రిపాడు

పోటీలో పాల్గొన్న పోటీదారులు

వినాయక చవితి సందర్భంగా ప్రతేడాది రైతులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఎడ్ల బండ లాగుడు ప్రదర్శన పోటీలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు కొప్పోలు వెంకటేశ్వర్లు తెలియజేశారు. మండలం రామానాయుడు పల్లిలో మంగళవారం 1220 కేజీల బరువు గల బండ లాగుడు పోటీలు ప్రారంభం కాగా ఈ పోటీలలో పలు గ్రామాల నుండి 9జతలు ఎడ్లు పాల్గొన్నాయి. వింజమూరు మండలం బిసి కాలనీకి చెందిన బాలాజీ ఎడ్లకు ప్రథమ బహుమతి రూ.15వేలు, కొడవలూరు మండలం రామన్నపాలెంకు చెందిన హేమంత్ రెడ్డి ఎడ్లు ద్వితీయ బహుమతి రూ.12వేలు, బుచ్చి మండలం దామరమడుగుకు చెందిన దువ్వూరు శైలజా రెడ్డి ఎడ్లు తృతీయ బహుమతి రూ9వేలు గెలుపొందారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పంగులూరు వెంకటేశ్వర్లు నాయుడు, గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వలంటీర్లు, గృహసారథులు కలిసి పనిచేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి



మాట్లాడుతున్న ఓబుల్‌రెడ్డి

వలంటీర్లు, గృహసారథులు కలిసి పనిచేయాలని వైసిపి మండల అధ్యక్షులు సిఎం ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని దాసరపల్లి పంచాయతీలో వలంటీర్లు గృహ సారథులు సచివాలయ కన్వీనర్లకు సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి యువ నాయకులు అభినవరెడ్డి ఆదేశాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ వలంటీర్లలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే చెపాలని కోరి ఇంకా ఎవరికైనా సంక్షేమ పథకాలు అందుకుంటే వారిని గుర్తించి వెంటనే సంక్షేమ పథకాలు అందించాలన్నారు. గృహ సారథుల ఎవరైనా ప్రలోభాలు గురిచేసిన వాటికి నమ్మకుండా మీరు జగనన్న కోసం మేకపాటి రాజగోపాల్ రెడ్డి గెలుపునకు పనిచేయాలని ప్రతి సంక్షేమ పథకం అర్హులకు అందజేసి 2024 అత్యధిక మెజార్టీ గెలుపు ప్రతిఒక్కరిపై ఉందని బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ కల్లూరు కృష్ణారెడ్డి, దాసరిపల్లి సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, ఎంపిడిఒ షేక్.సుభహాన్, సచివాలయ కన్వీనర్ నారపరెడ్డి, వైసిపి నాయకులు ఇస్మాయిల్, మేరం పెద్ద సుబ్బయ్య, ఇత్తడి రమణయ్య పాల్గొన్నారు.

శరవేగంగా ఆనకట్ట పనులు

ప్రజాశక్తి-ఉదయగిరి

నాణ్యత ప్రమాణాలతో పనులను వేగవంతం చేయాలని ఇరిగేషన్ ఎఇలు చంద్రమౌళి, సిహెచ్ వేణు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆనకట్ట సమీపంలో జరుగుతున్న బ్రిడ్జి పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనకట్ట పనులు ముమ్మరంగా సాగుతున్నాయని నవంబర్ కల్లా బ్రిడ్జి పనులు పూర్తి చేసేందుకు పనులను శరవేగంగా చేపడుతున్నా మన్నారు. అందులో భాగంగా బ్రిడ్జి రివెట్ మెంట్ పనులు చేపడుతూ వాకర్లకు ఎలాంటి ఇబ్బందులు ఆటంకాలు కలగకుండా బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. అనంతరం చేపడుతున్న పనులను వారు పరిశీలించారు. వారి వెంట కాంట్రాక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పలుచోట్ల చవితి ఉత్సవాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి స్వగ్రామం బ్రాహ్మణపల్లిలో వినాయక చవితి సందర్భంగా పూజలు నిర్వహించారు. మండలంలో ప్రజలు భక్తిశ్రద్ధలతో గణపతి పూజలు నిర్వహించారు. వాడవాడల్లో ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలంకరణలు చేయగా, వివిధ ప్రత్యేక ఆకృతుల్లో ఉన్న గణనాథుడి విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. గణనాథుని విగ్రహాల వద్ద దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : వివేకానంద యూత్ ఆధ్వర్యాన ఆవుల భూపతి రాజు అధ్యక్షతన మట్టి వినాయక విగ్రహ ఆతిథ్యకార్యక్రమానికి మండల భక్తుల నుండి విశేష స్పందన వెల్లువెత్తాయి. వినాయక పండుగ సందర్భంగా వివేకానంద యూత్ యువకులు దుద్దుగుంట శ్రీనివాసులు, తరుణ్ నందా, వెంకట్, వెంకటేశ్వర్లు, మల్లికార్జునా, మహేష్, శ్రీనులు వినాయకమట్టి ప్రతిమలకు ఆతిథ్య కార్యక్రమంలో ఉదయగిరి మండల వినాయకస్వామిని భక్తితో స్వామివారి ఆతిథ్యాన్ని వందల సంఖ్యలో స్వీకరించారు. పంచాయతీలో ప్రతి వీధిలో వినాయక ప్రతిమలు వెలవడంతో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సిపి యువనాయకులు కల్లూరి రాజారెడ్డి అధిక సంఖ్యలో యువకులు భక్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : ఏ పని ప్రారంభించాలన్నా తొలి పూజ వినాయకుడితోనే మొదలు అవుతుంది. అటువంటి వినాయక చవితి వేడుకలు ఎంతో భక్తి శ్రద్ధలతో అన్ని గ్రామాలలో ప్రారంభమయ్యాయి. ఏరియాను బట్టి మూడు రోజులు, ఐదు రోజులు, తొమ్మిది రోజులు నిర్వహిస్తారు. యువత, చిన్నారులు పండుగను ఆనందంతో జరుపుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఆ గ్రామంలో పూజలు అందుకోవాల్సిన వినాయకుడు రాజకీయ వర్గ విభాగాలతో గ్రామం బయటే పూజలు అందుకుంటున్న పరిస్థితి మండలంలోని విరువూరులో చోటుచేసుకుంది. విరువూరు ప్రధాన గ్రామం రామాలయం వద్ద, మారుతి నగర్ వద్ద వినాయక విగ్రహాలకు ఏర్పాటు చేసేందుకు ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. గ్రామంలోని రావాలయం వద్ద ఏర్పాటు చేసేందుకు విగ్రహాన్ని తీసుకు రాగా ఎస్ఐ విజయ్ శ్రీనివాస్ 144వ సెక్షన్ ఉందని విగ్రహం ఏర్పాటుకు అనుమతి లేదని ట్రాక్టర్‌లో ఎక్కించి గ్రామ శివారులోని ఆంజనేయస్వామి ఆలయం వద్దకు పంపేశారు. వర్గ విభేదాలతో విగ్రహం ఏర్పాటు చేస్తే వీరుల పండగకు సంబంధించి నిప్పుల గుండంను వెలిగిస్తామని ఒక వర్గం తేల్చి చెప్పడంతో నిలిచి పోయింది. ఇక చేసేది ఏమీ లేక ఆంజనేయస్వామి ఆలయం వద్దనే ఎటువంటి మండపం లేకుండానే యువకులు పూజ చేసి మ.మ. అనిపించారు. ఈ గ్రామంలో రాజకీయ విభేదాలు రోజు రోజుకు ముదిరి పాకాన పడుతున్నాయి. గ్రామంలో ఉండవలసిన వినాయకుడు గ్రామం బయట ఉండవలసిన పరిస్థితి నెలకొందని, రాజకీయ కక్షలతో రాజకీయ కక్షతో ఇలా చేయటం ఎంతవరకు సమంజసం అంటూ రాజకీయ నాయకులు, పోలీసులు తీరుపై సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది.

ప్రజాశక్తి-కావలి : వినాయక చవితి సందర్భంగా పర్యావరణాన్ని కాపాడే దిశగా సోమవారం శంకర మఠం కావలి వద్ద ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బ్రాహ్మణ మహా సంఘం కావలి వారి ఆధ్వర్యంలో 500 మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు ఉచితంగా ఇచ్చారు. వినాయక వ్రత కల్ప పుస్తకాలు కూడా ఇవ్వడం జరిగింది. ఇంకా ఎంట్రిల్ కుమార్ పత్రిని ఇచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయక ప్రతిమలను సంతోషంగా తీసుకొని సంఘం వారికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పి.వి.ఎస్. ప్రసాద్, సంఘం ట్రెజరర్ టివిఎంఎస్ ప్రకాష్ రావు, స్టేట్ ఈసీ మెంబర్ తెలికేపల్లి శ్రీనివాసులు, ఎంవిఎస్ రాజేంద్ర కుమార్, సెక్రటరీ పాతూరు తెలికేపల్లి రమేష్ పాల్గొన్నారు.

గణేష్ విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లు

- నిమజ్జనం ఊరేగింపులు ప్రశాంతంగా జరపండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలు నిమజ్జోత్సవం ఊరేగింపులు ప్రశాంతంగా నిర్వహించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని , వీటిని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ముత్యాలరావు అన్నారు. మంగళవారం మూడవరోజు నిమజ్జనం నిర్వహించడం ఆనవాయితీ ఆత్మకూరు పట్టణంలో సుమారు 100 విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఆయా విగ్రహాలలో ఏర్పాటు చేసిన నిర్వాహకులు పోలీసులు నిర్ణయించిన మార్గంలోనే ఊరేగింపు సాగాలని పోలీసులకు సహకరించాలని ఎస్ఐ తెలిపారు. వినాయక చవితి గ్రహాల నిమర్జనం ఆత్మకూరు చెరువు వద్ద నిర్వహించనున్న క్రమంలో అక్కడ కావలసిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమిషనర్ బి.నాగేశ్వరరావు తెలిపారు. నిబంధనలు మేరకు విగ్రహాలు నిమజ్జనం సమయంలో ప్రమాదాలు చోటు చేసుకోకుండా కొద్దిమంది మాత్రమే చెరువు వద్ద ఉండాలన్నారు. నిమజ్జనం జరుగుతున్న సందర్భంగా పట్టణంలో పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపినట్లు నిమజ్జనోత్సవం పూర్తయిన అనంతరం సరఫరా పునరుద్ధరించినట్లు తెలియజేశారు.

వైభవంగా వినాయక చవితి వేడుకలు

- యువత ఉత్సాహంగా ఉట్టి వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం వినాయక చవితి పురస్కరించుకొని దాదాపు 100 విగ్రహాలు వరకు ఏర్పాటు చేశారు. మంగళవారం పట్టణంలో పలు వీధుల్లో నాయకులు కొలువుదీరారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి మండపాలకు ప్రత్యేక అలంకార విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. గణపతి పూజలతో పట్టణ గ్రామాలలో సందడి వాతావరణం నెలకొంది. ఈ వినాయక చవితి పండుగ చూసేందుకు ఇతర ప్రదేశాలలో ఉన్న వారు కుటుంబ సభ్యులు స్వగ్రామాలకు తరలివచ్చారు. మంగళవారం పలుచోట్ల యువత ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని నాగేంద్రపురం, బ్రాహ్మణ వీధి, ప్రియదర్శిని నగర్, సుందరమ్మ ఆలయం వద్ద, తోట వీధి, యాదవ వీధి, జె ఆర్ పేట, ఎ సి ఎస్ ఆర్ కాలనీ, ఎల్ ఆర్ పల్లి, పొందురు గుంట తదితర ప్రాంతాలలో వినాయక చవితి విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తులతో పూజలు నిర్వహించారు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఇళ్ల వద్ద మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసి మహిళలు చిన్నారులు పూజలు నిర్వహించి కుడుములు ఆవుపాలు తదితర నైవేద్యాలు సమర్పించారు. అధిక సంఖ్యలో మహిళలు మండపాల వద్ద బారులు తీరారు.

పోలీస్ వారికి సహకరించండి

ప్రజాశక్తి-బిట్రగుంట : వినాయక ఊరేగింపు సమయంలో ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని ఎస్ఐ శేఖర్‌బాబు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక చవితి సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు నిమజ్జనం సమయంలో కమిటీ సభ్యులు ప్రజలు పోలీస్ వారితో సహకరించాలని, నిమజ్జన సమయంలో మందు సేవించడం, అశ్లీల నృత్యాలు చేయడం, వాహనాలలో పిల్లలను తీసుకురావడం, వాహనాలపై నుండి ప్రసాదాలను పంపిణీ చేయడం, పక్కన వారిని అసభ్యంగా మాట్లాడడం వంటివి చేయరాదని, నిమజ్జనం ఉదయం పూట జరిగేటట్లు చూడాలన్నారు. సాయంత్రం 6 గంటల లోపు మాత్రమే అనుమతి ఇవ్వబడునని, నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా ప్రవర్తించినచో వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని రూరల్ సిఐ రాజేష్ ఆదేశాలు జారీ చేశారని ప్రజలు సహకరించాలని తెలిపారు.